క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే ప్రతాప్ ప్రచారం

ఆగిరిపల్లి: వైఎస్సార్ సీపీ నూజివీడు ఎమ్మెల్యే అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావు గురువారం ఉదయం చొప్పరమెట్లలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు తెలిపారు. నాయకులు, కార్యకర్తలంతా పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు స్వామిదాసు ఎన్నికల ప్రచారం

గంపలగూడెం: వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు గురువారం మండలంలోని ఐదు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు తెలిపారు. ఉదయం 7 గంటలకు తోటమూల నుంచి ప్రచార కార్యక్రమం ప్రారంభమై పెద్ద కొమిర, గోసవీడు గ్రామాల్లో జరుగుతుందని చెప్పారు. సాయంత్రం 4 గంటలకు సత్యాల పాడు, 6 గంటలకు మేడూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తారన్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

ఎన్నికల పరిశీలకుడు ప్రీతీందర్‌సింగ్



తిరువూరు: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అక్రమంగా మద్యం, నగదు, విలువైన వస్తువులను తరలించే వారిపై నిఘా ఉంచాలని, చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా ఎన్నికల పరిశీలకుడు ప్రీతీందర్‌సింగ్ పోలీసులను ఆదేశించారు. తిరువూరు సమీపంలోని రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టును బుధవారం ఆయన తనిఖీ చేశారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా తరలించే నగదును స్వాధీనపరచుకుని ఉన్నతాధికారులకు తెలియజేయాలని, చెక్‌పోస్టుల్లో రికార్డులు సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. ఏసీపీ మురళీమోహన్, సీఐ రాంబాబు, ఎస్‌ఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు సన్మానం



తిరువూరు: కార్మికుల సంక్షేమానికి, వారి హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. తిరువూరు సినిమా హాల్స్ సెంటర్‌లో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా బుధవారం భవన నిర్మాణ కార్మికులను స్వామిదాసు సత్కరించారు. కార్మిక చట్టాల ద్వారా అసంఘటిత కార్మికులకు లభించే ప్రయోజనాలు కాపాడతామని, ప్రభుత్వం నుంచి కార్మికులకు రావలసిన అన్ని సదుపాయాలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరువూరు కేడీసీసీ బ్యాంకు ఆవరణలో అసోసియేషన్ పతాకాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లినేని రఘురాం ఆవిష్కరించారు. అనంతరం కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు. సీపీఎం, సీపీఐ, సీఐటీయూ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో పలు కూడళ్లలో అరుణ పతాకాలను ఆవిష్కరించారు.

వైభవంగా ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవం

గంపలగూడెం: గంపలగూడెం గ్రామ దేవత ముత్యాలమ్మ ఆలయ 9వ వార్షికోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. తొలుత అమ్మవారికి భకులచే పంచామృతాలతో అభిషేకం జరిపారు. నూతన వస్త్రాలు, వెండి, బంగారు ఆభరణాలు, వివిధ రకాల పూలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు భాస్కరబొట్ల శ్యామ్‌ప్రసాద్‌చే సహస్ర కుంకుమార్చన చేశారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా 150 మంది మహిళలకు చీరలు, గాజులు పంపిణీ చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు. కమిటీ సభ్యులు బొడ్డు నరసింహారావు, కొత్తగుండ్ల నరసింహారావు, రేగళ్ల వీరారెడ్డి, కాజా రవికుమార్ పర్యవేక్షించారు.

4 నుంచి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

తిరువూరు: ఈ నెల 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వర్తించే సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఈనెల 4వ తేదీ నుంచి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించామని తిరువూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మాధవి తెలిపారు. కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, గుంటూరు జిల్లాల్లో ఓటు హక్కు కలిగి ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులుగా నియమితులైనవారు ఈ నెల 4, 5, 6 తేదీల్లో తిరువూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని కోరారు.

నూజివీడు గడ్డ.. జమీందారుల అడ్డా అని చెప్పొచ్చు. మొదటి స్వాతంత్ర్యోద్యమం పూర్వం నుంచి నూజివీడు జమీందారుల పాలనకు కేంద్రంగా ఉండి రాజకీయ చైతన్యబావుటా ఎగురవేస్తూ వస్తోంది. నూజివీడు నియోజకవర్గం ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం. మామిడితోటలకు నిలయంగా ఉన్న నియోజకవర్గంలో రైతులు వరి, మొక్కజొన్న, నాటు పొగాకు, మిర్చి, అరటి, ఆయిల్‌పామ్ తదితర పంటలను సాగుచేస్తారు. –నూజివీడు

నూజివీడు గడ్డ.. జమీందారుల అడ్డా

నియోజకవర్గ ముఖచిత్రం – నూజివీడు



నూజివీడులోని జమిందారుల కోట

విలక్షణ రాజకీయాలకు నెలవు

నూజివీడు విలక్షణ రాజకీయాలకు నెలవుగా పేరుగాంచింది. ఎమ్మార్ అప్పారావు ఐదుసార్లు వరుసగా ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆంధ్రా విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్‌గా, రాజ్యసభ సభ్యులుగా, రాష్ట్ర మంత్రిగా పనిచేసిన ఆయనకు వరుసగా ఐదుసార్లు అధికారాన్ని కట్టబెట్టింది నూజివీడు. భూపోరాట ఉద్యమాలకు నాయకుడైన దాసరి నాగభూషణరావు రాజకీయ ప్రస్థానం, పోరాటోద్యమాన్ని ప్రారంభించింది ఇక్కడి నుంచే. ఎన్టీరామారావు 1983లో టీడీపీని ఏర్పాటు చేసినప్పుడు జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ గాలి వీస్తే..ఇక్కడ మాత్రం స్వతంత్ర అభ్యర్థిగా నిలబడిన కోటగిరి హనుమంతరావు విజయం సాధించారు. మైసూర్ తరహాలో ఇక్కడ దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు. దీంతో రెండో మైసూర్‌గా నూజివీడు ప్రసిద్ధి చెందింది. వైఎస్ రాజశేఖరరెడ్డి ట్రిపుల్ ఐటీని స్థాపించి దేశ చిత్రపటంలో నూజివీడుకు ప్రత్యేక స్థానాన్ని తీసుకొచ్చారు.

పేదలకు భూముల పంపిణీ ..

నూజివీడు ప్రాంతం మేకా వంశీయులైన జమీందారుల ఏలుబడిలో సాగింది. వీరు వేలాది ఎకరాల భూములను పేదలకు పంచి పెట్టారు. ఆంధ్రా యూనివర్సిటీ వైస్‌చాన్సలర్‌గా, రాష్ట్ర మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన ఎమ్మార్ అప్పారావు, ప్రస్తుత ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు జమిందారుల కుటుంబానికి చెందిన వారే. ఎమ్మార్ అప్పారావు విద్యావ్యాప్తికి విశేషంగా కృషి చేశారు. పట్టణంలోని ఎస్ఆర్ఆర్ హైస్కూల్, కృష్ణా యూనివర్సిటీ పీజీ కేంద్రానికి ఇచ్చిన స్థలాలు, బిల్డింగ్‌లు రూ.కోట్లు పలుకుతాయి. విజయవాడలోని ఎస్ఆర్ఆర్ కాలేజీ స్థలాలు కూడా వీరివే. వీణల తయారీకి కూడా నూజివీడు పట్టణం ప్రసిద్ధి. పనస చెక్కను ఉపయోగించి వీణలను తయారు చేస్తారు.

నియోజకవర్గ ప్రత్యేకతలు..

- నూజివీడులోని శ్రీ కోట మహిషాసురమర్దని అమ్మవారి ఆలయంలో ఏటా దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. మైసూర్ తరహా ఉత్సవాలు నిర్వహిస్తుండటంతో దీనికి రెండో మైసూర్‌గా పేరుంది.
- ఆగిరిపల్లిలోని శ్రీ వ్యాఘ్ర శోభనాచలస్వామి ఆలయం ఉంది. ఈ ఆలయం రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తారు.
- నూజివీడు ప్రాంతం మామిడి తోటలకు ఎంతో ప్రసిద్ధి. ఇక్కడ పండే బంగినపల్లి, రసాలకు ప్రపంచ స్థాయి ఆదరణ లభిస్తుంది.
- నూజివీడులో జ్ఞాన సరస్వతి ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయానికి మూల నక్షత్రం రోజున, దసరా ఉత్సవాల్లో సరస్వతీ దేవి అలంకరణ రోజున వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోవడంతో పాటు తమ పిల్లలకు అక్షరాభ్యాసాలు చేయిస్తారు.
- మామిడి తోటల్లో వ్యాపించే తెగుళ్లు, పురుగుల నివారణకు సూచనలు, సలహాలు ఇచ్చేందుకు, నూతన పరిశోధనలు జరిపేందుకు నూజివీడులో మామిడి పరిశోధనస్థానం సైతం ఉంది.
- ట్రిపుల్ ఐటీ, ఇంజినీరింగ్, ఫార్మసీ, పీజీ కళాశాలలు అందుబాటులో ఉండటంతో నూజివీడు ప్రాంతం విద్యాకేంద్రంగా విరాజిల్లుతోంది.



నూజివీడులోని గుర్రంగేటు



నూజివీడు ట్రిపుల్ ఐటీ

కోటగిరిని ఓడించిన ఘనత ప్రతాప్ అప్పారావుదే

నూజివీడు నియోజకవర్గంలో కోటగిరి హనుమంతరావు అంటే ఒక ప్రత్యేకత ఉండేది. హనుమంతరావు పోటీలో ఉంటే గెలుపు ఆయనదేననే ప్రచారం ఉండేది. ఆయన గెలిస్తే రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం వస్తుందనే సెంటిమెంట్ కూడా ఉంది. అలాంటి కోటగిరి హనుమంతరావును 2004 ఎన్నికల్లో మేకా ప్రతాప్ అప్పారావు కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోకి దిగి మట్టి కరిపించారు. ఆ ఎన్నికల్లో ప్రతాప్ అప్పారావు, కోటగిరి హనుమంతరావుపై 19,208 ఓట్ల మెజారిటీతో గెలుపు బావుటా ఎగురవేశారు. అప్పటి వరకు హనుమంతరావు 1983, 1985, 1994, 1999 ఎన్నికల్లో గెలుపొందుతూ రాగా, 2004లో ప్రతాప్ అప్పారావు ఉధృతిలో హనుమంతరావు జైత్రయాత్రకు బ్రేక్ పడింది.

ఓటర్లు.. పోలింగ్ స్టేషన్లు..

తొలి ఎన్నికలు : 1952
మొత్తం ఓటర్లు: 69,991 మంది
2024లో ఓటర్లు: 2,38,981
పురుషులు: 1,18,104
మహిళలు: 1,20,867
థర్డ్ జెండర్: 10 మంది
పోలింగ్ స్టేషన్ల సంఖ్య: 286
చాట్రాయి మండలంలో పీఎస్‌లు : 1 నుంచి 50
ముసునూరు మండలం పీఎస్‌లు : 51 నుంచి 108
నూజివీడు పీఎస్‌లు : 109 నుంచి 227
ఆగిరిపల్లి పీఎస్‌లు : 228 నుంచి 286



వైఎస్ జగన్ పాలనలో అందిన పథకాలు..

పథకం	లబ్ధిదారులు	చేకూరిన మొత్తం రూ.
వైఎస్సార్ ఆసరా	59,977	211,76,70,852
అమ్మఒడి	42,650	156,15,61,075
వైఎస్సార్ చేదోడు	13,025	8,43,24,000
అర్చకులు	902	1,10,25,000
వైఎస్సార్ పంటల బీమా	2,761	5,01,07,813
ఈబీసీ నేస్తం	3,424	17,77,99,355
హౌసింగ్	7,877	85,97,56,816
రైతుల ఇన్‌పుట్ సబ్సిడీ	5,605	2,29,07,571
జగనన్న తోడు	6,071	3,46,31,697
జగనన్న వసతిదీవెన	16,890	25,56,66,544

		రూ.
జగనన్న విద్యాదీవెన	17,284	48,42,59,412
కాపునేస్తం	3,665	17,76,34,837
పింఛన్లు	48,343	337,87,38,145
రైతుభరోసా	41,349	188,60,40,135
సున్నావడ్డీ పంట రుణాలు	18,373	31,00,52,660
సున్నావడ్డీ	58,195	21,30,33,768
వాహనమిత్ర	9,284	13,39,44,820
వైఎస్సార్ చేయూత	45,511	152,59,84,126

నాన్ డీబీటీ

		రూ.
గోరుముద్ద	15,183	13,93,61,346
ఇళ్ల స్థలాలు	12,985	194,55,15,335
జగనన్న తోడు రుణాలు	7011	15,43,14,358
ట్యాబ్‌లు	2724	3,06,17,218
విద్యాకానుక	16,318	10,81,61,686
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	13,530	21,65,37,773
లబ్ధిదారులు	3,32,721 మంది	
లబ్ధి : ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) ద్వారా		1,326.51 కోట్లు
పరోక్ష నగదు బదిలీ (నాన్ డీబీటీ) ద్వారా		258.45 కోట్లు

నైసర్గిక స్వరూపం..

నూజివీడు పట్టణం, నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి మండలాలు ఉన్నాయి. నియోజకవర్గానికి ఉత్తరాన చింతలపూడి నియోజకవర్గం, తూర్పున దెందులూరు నియోజకవర్గం, దక్షిణాన గన్నవరం నియోజకవర్గం, పడమర వైపున మైలవరం, తిరువూరు నియోజకవర్గాలు సరిహద్దులుగా ఉన్నాయి.
నియోజకవర్గం వైశాల్యం : 236 చ.కి.మీ.
నూజివీడు : గ్రేడ్–2 మున్సిపాలిటీ, పట్టణంలో 32 వార్డులు ఉన్నాయి.
నియోజకవర్గం జనాభా : 3,50,341
గ్రామీణ జనాభా : 80 శాతం
పట్టణ జనాభా : 20 శాతం



గెలిచిన అభ్యర్థుల వివరాలు

- 1952, 1955, 1962, 1967, 1973 సంవత్సరాల్లో ఎమ్మార్ అప్పారావు
- 1978, 1989లో పాలడుగు వెంకట్రావు
- 1983,1985,1994, 1999లో కోటగిరి హనుమంతరావు
- 2004, 2014, 2019లో మేకా వెంకట ప్రతాప్ అప్పారావు
- 2009లో చిన్నం రామకోటయ్య

ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ పరిశీలన

నూజివీడు: పట్టణంలోని సారథి ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌ను సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎస్ఏ రామన్ బుధవారం పరిశీలించారు. నూజివీడు విచ్చేసిన ఆయన నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ వై.భవానీశంకరితో కలిసి సారథి ఇంజినీరింగ్ కళాశాలకు వెళ్లి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలించేందుకు ఏర్పాటు చేసిన రూట్‌మ్యాప్, ఈవీఎంలు, కంట్రోల్ యూనిట్‌లు, వీవీప్యాట్‌ల భద్రత తదితర అంశాల గురించి రిటర్నింగ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ఎన్నికల మార్గదర్శకాల ప్రకారం ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సామగ్రి పంపిణీకి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రొద్దం వెంకట రామిరెడ్డి, తహసీల్దార్ ఏవీ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ల పరిశీలన

ఎన్నికల పరిశీలకులు ఎస్ఏ రామన్ బుధవారం మండలంలోని పలు పోలింగ్ స్టేషన్‌లను సందర్శించి, అక్కడి సదుపాయాలను పరిశీలించారు.



నూజివీడులోని సారథి ఇంజినీరింగ్ కాలేజీలో స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న రామన్

నూజివీడు జెడ్పీ బాలికల హైస్కూల్ ప్లస్‌లోని 142, 143, 144, 145 పోలింగ్ కేంద్రాలు, గొల్లపల్లి హైస్కూల్లోని 208, 209, 210 పోలింగ్ కేంద్రాలను సందర్శించి సౌకర్యాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యుత్, నీరు, బాత్‌రూమ్‌లు, ఫ్యాన్లు తదితర సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వికలాంగులు పోలింగ్ స్టేషన్‌లోకి వెళ్లేందుకు వీలుగా ర్యాంపులు ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఆయన వెంట రిటర్నింగ్ అధికారి వై.భవానీశంకరి ఉన్నారు.

చనుబండలో ఇంటింటికీ వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం

చాట్రాయి: మండలంలోని చనుబండ గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఆ కుటుంబానికి చేకూరిన పథకాల లబ్ధిని వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ప్రతాప్ అప్పారావు, కారుమూరి సునీల్ యాదవ్‌లను గెలిపించాలని కోరారు. జగన్ ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, చంద్రబాబు వస్తే పథకాలు రద్దు చేస్తారని ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ విస్సంపల్లి జ్యోతి, ఎంపీటీసీ దార్ల సోనీ ఆనంద్, వైఎస్సార్ సీపీ నాయకులు మోరంపూడి నాగేశ్వరరావు, వనమా వాసు, వంకిణి వెంకటేశ్వరరావు, దిరిశాల చినబాబు, జల్లేపల్లి పరమేశ్వరరావు పొగడపూల శివకుమార్, విస్సంపల్లి రామకృష్ణ, దార్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మూడు గడ్డివాములు, పశువుల పాక దగ్ధం

గాదెవారిగూడెం(గంపలగూడెం): మండలంలోని గాదెవారిగూడెంలో బుధవారం అగ్నిప్రమాదం జరిగింది. మూడు గడ్డివాములు, ఒక పశువుల పాక కాలి బూడిదయ్యాయి. సేకరించిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నంద్యాల సైదుబాబు, నంద్యాల సురేంద్రబాబు, నంద్యాల కృష్ణారావు స్థానికంగా పశువుల మేత దొరకని కారణంగా గడ్డిని కొనుగోలు చేసి ఇంటి వెనుక ఖాళీ స్థలంలో వాములు వేశారు. ఒక గడ్డివామి వద్ద చెలరేగిన మంటలు మిగిలిన వాటికి అంటుకున్నాయి. గ్రామస్తులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. తిరువూరు అగ్నిమాపక కేంద్రం సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేశారు. ఈ ప్రమాదంలో నంద్యాల సైదుబాబు, నంద్యాల సురేంద్రబాబు, నంద్యాల కృష్ణారావుకు చెందిన గడ్డివాములు, నంద్యాల రాఘవరావుకు చెందిన పశువుల పాక కాలిబూడిదయ్యాయి. అగ్నిప్రమాదానికి కారణం తెలియలేదు.



దగ్ధమవుతున్న గడ్డివామి

నూజివీడులో ఘనంగా మేడే వేడుకలు

నూజివీడు: నూజివీడు మండలం, పట్టణంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మేడే వేడుకలను కార్మికులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తుక్కులూరు కోరమాండల్ పెయింట్స్ ఫ్యాక్టరీ వద్ద కార్మికులు మేడే పతాకాన్ని ఎగురవేశారు. నూజివీడు ముఠావర్కర్స్ యూనియన్ బిల్డింగ్ వద్ద, పెద్ద గాంధీబొమ్మ సెంటర్‌లో, కోఆపరేటివ్ బ్యాంకు వద్ద, బస్టాండు, భవన నిర్మాణ కార్మిక భవన్, ఏరియా ఆసుపత్రిలో, సివిల్ సప్లయిస్ కార్మికులు ఆయా ప్రాంతాల్లో ఏఐటీయూసీ పతాకాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు చలసాని వెంకట రామారావు మాట్లాడుతూ మేడే ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చాట్ల పుల్లారావు, అక్కినేని రాజా తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో...

సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. చిన్న గాంధీబొమ్మ సెంటర్, బస్టాండు సెంటర్, ట్రిపుల్ ఐటీ వద్ద మేడే పతాకాలను ఎగురవేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎన్ఆర్ హనుమాన్లు, జి.రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: మండలంలో మేడే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆగిరిపల్లిలోని సీపీఎం కార్యాలయంలో, నెక్కలం గొల్లగూడెం కుశలవ కంపెనీ వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. సీపీఎం మండల కార్యదర్శి శివ నాగరాజు, ప్రసాదు, రాజులపాటి చంటి, కార్మిక సంఘం అధ్యక్షుడు నైనవరపు ఉలక్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం, నాయకులు పాల్గొన్నారు.



నూజివీడు మేడే వేడుకల్లో పాల్గొన్న నాయకులు, కార్మికులు

- **గంపలగూడెం:** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని మండలంలోని పలు గ్రామాల్లో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఊటుకూరులో వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ జెండాను యూనియన్ అధ్యక్షుడు జక్కుల కృష్ణ ఎగురవేసి మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ఉండాలన్నారు. ఉపాధ్యక్షులు షేక్ రహంతుల్లా, కార్యదర్శి మేరుగు రంజిత్‌కుమార్, కార్మికులు పాల్గొన్నారు. తోటమూల టూవీలర్ మెకానిక్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వై–జంక్షన్ నుంచి గంపలగూడెం గాంధీ సెంటర్ వరకు మెకానిక్‌లు బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా తోటమూల యూనియన్ జెండాను ఆవిష్కరించారు. సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో తోటమూల సీపీఎం కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జెండా ఆవిష్కరించారు.

కార్మికులకు అండగా జగన్ ప్రభుత్వం

ఇబ్రహీంపట్నం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే కార్మికుల సంక్షేమం జరుగుతుందని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతి రావు అన్నారు. ఇబ్రహీంపట్నంలో వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ హెచ్–128 ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిగాయి. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. జగనన్న ప్రభుత్వం కార్మికులకు ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. యూనియన్ అధ్యక్షుడు కుటుంబరావు, కార్యదర్శి శ్రీరాములు, వైఎస్సార్ కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు జానీ షరీఫ్, నాగమల్లేశ్వరరావు, ఉష, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

- **ఎ.కొండూరు:** మండలంలోని రామచంద్రాపురం, చీమలపాడు, ఎ.కొండూరు, కంభంపాడు, గొల్లమండల గ్రామాల్లో బుధవారం మేడే వేడుకలు సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ మండల కార్యదర్శి జట్టి వెంకటేశ్వరరావు మేడే ప్రాధాన్యతను వివరించారు. అనంతరం కంభంపాడు ముఠా యూనియన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. సీపీఎం, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం: రెడ్డిగూడెంలో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో భవన నిర్మాణ కార్మికుల సంఘం సీఐటీయూ మండల అధ్యక్షులు కొండపల్లి పరమేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. కొవ్వూరు సుబ్బారావు, టి, నాగరాజు, సిద్దు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

రేపటి నుంచి మైలవరం ఆర్‌సీఎం చర్చి స్వర్ణోత్సవాలు

మైలవరం: మైలవరం ఆర్‌సీఎం చర్చి స్వర్ణోత్సవాలు మే 3 నుంచి 5వ తేదీ వరకు జరుగుతాయని విచారణ గురువు అనిల్ ఫ్రాన్సిస్ తెలిపారు. మైలవరం ఆర్‌సీఎం చర్చి కార్యాలయంలో బుధవారం మీడియాతో ఆయన మాట్లాడారు. చర్చి ప్రారంభించి 50 వసంతాలు పూర్తయ్యాయని, 50 వసంతాల విశ్వాస పండుగను మైలవరం పరిసర గ్రామాలలోని విశ్వాసులు ఘనంగా జరుపుకుంటారని చెప్పారు. మే 5న ప్రత్యేక జూబ్లీ మహోత్సవాల్లో విజయవాడ మేత్రాణులు తెలగతోటి జోసఫ్ రాజారావు తదితరులు పాల్గొంటారని వివరించారు.

మద్యం, సారా విక్రేతల అరెస్ట్

తిరువూరు: తిరువూరు ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో బుధవారం నిర్వహించిన దాడుల్లో ఇద్దరు సారా విక్రేతలను, ఇద్దరు అక్రమ మద్యం అమ్మకందారులను అధికారులు అరెస్టు చేశారు. విస్సన్నపేట మండలం కలగరలో మోటపోతుల రామారావు నుంచి ఐదు లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. ఎ. కొండూరు మండలం కుమ్మరికుంట్ల తండాలో లావూరి శివ నుంచి ఐదు లీటర్ల సారా లభ్యమైంది. గంపలగూడెం మండలం కొణిజర్లలో గుడిద రాంబాబు 29 తెలంగాణ మద్యం సీసాలను ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా ఎస్ఈబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. తిరువూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో తెలంగాణ మద్యం విక్రయిస్తున్న ఊయల అనసూయ నుంచి 56 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తిరువూరు కోర్టులో హాజరుపరిచామని ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపారు.



క్లుప్తంగా

నేడు స్వామిదాసు ఎన్నికల ప్రచారం

గంపలగూడెం: వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు గురువారం మండలంలోని ఐదు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు తెలిపారు. ఉదయం 7 గంటలకు తోటమూల నుంచి ప్రచార కార్యక్రమం ప్రారంభమై పెద్ద కొమిర, గోసవీడు గ్రామాల్లో జరుగుతుందని చెప్పారు. సాయంత్రం 4 గంటలకు సత్యాల పాడు, 6 గంటలకు మేడూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తారన్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

ఎన్నికల పరిశీలకుడు ప్రీతీందర్‌సింగ్



తిరువూరు: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అక్రమంగా మద్యం, నగదు, విలువైన వస్తువులను తరలించే వారిపై నిఘా ఉంచాలని, చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా ఎన్నికల పరిశీలకుడు ప్రీతీందర్‌సింగ్ పోలీసులను ఆదేశించారు. తిరువూరు సమీపంలోని రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టును బుధవారం ఆయన తనిఖీ చేశారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా తరలించే నగదును స్వాధీనపరచుకుని ఉన్నతాధికారులకు తెలియజేయాలని, చెక్‌పోస్టుల్లో రికార్డులు సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. ఏసీపీ మురళీమోహన్, సీఐ రాంబాబు, ఎస్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు సన్మానం



తిరువూరు: కార్మికుల సంక్షేమానికి, వారి హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. తిరువూరు సినిమాహాల్స్ సెంటర్‌లో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా బుధవారం భవన నిర్మాణ కార్మికులను స్వామిదాసు సత్కరించారు. కార్మిక చట్టాల ద్వారా అసంఘటిత కార్మికులకు లభించే ప్రయోజనాలు కాపాడతామని, ప్రభుత్వం నుంచి కార్మికులకు రావలసిన అన్ని సదుపాయాలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరువూరు కేడీసీసీ బ్యాంకు ఆవరణలో అసోసియేషన్ పతాకాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లినేని రఘురాం ఆవిష్కరించారు. అనంతరం కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు. సీపీఎం, సీపీఐ, సీఐటీయూ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో పలు కూడళ్లలో అరుణ పతాకాలను ఆవిష్కరించారు.

వైభవంగా ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవం



గంపలగూడెం: గంపలగూడెం గ్రామ దేవత ముత్యాలమ్మ ఆలయ 9వ వార్షికోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. తొలుత అమ్మవారికి భకులచే పంచామృతాలతో అభిషేకం జరిపారు. నూతన వస్త్రాలు, వెండి, బంగారు ఆభరణాలు, వివిధ రకాల పూలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు భాస్కరబొట్ల శ్యామ్‌ప్రసాద్‌చే సహస్ర కుంకుమార్చన చేశారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా 150 మంది మహిళలకు చీరలు, గాజులు పంపిణీ చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు. కమిటీ సభ్యులు బొడ్డు నరసింహారావు, కొత్తగుండ్ల నరసింహారావు, రేగళ్ల వీరారెడ్డి, కాజా రవికుమార్ పర్యవేక్షించారు.

4 నుంచి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

తిరువూరు: ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వర్తించే సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఈనెల 4వ తేదీ నుంచి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించామని తిరువూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మాధవి తెలిపారు. కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, గుంటూరు జిల్లాల్లో ఓటు హక్కు కలిగి ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులుగా నియమితులైనవారు ఈ నెల 4, 5, 6 తేదీల్లో తిరువూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని కోరారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ విప్లవం

వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి తిరుపతిరావు



నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్న తిరుపతిరావు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ, అభివృద్ధి విప్లవంతో సుపరిపాలనకు శ్రీకారం చుట్టారని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు అన్నారు. కొండపల్లి ఆరుపంపుల ప్రాంతంలో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. గతంలో ఎవరూ అమలు చేయని సంక్షేమ, అభివృద్ధి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సాధ్యమైందన్నారు. కొండపల్లి మున్సిపాల్టీలో 73,580 మంది జనాభాలో 67,515 మందికి డీబీటీ ద్వారా రూ.197,35,34,105 నగదును ప్రజలకు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కు దక్కిందన్నారు. సీఎం వైఎస్ జగన్ సారథ్యంలోనే మరలా ఈ పథకాలు అమలవుతాయని చెప్పారు. 2014లో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి 600లకు పైగా హామీలు ఇచ్చి అమలు చేయలేదన్నారు. ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని చెప్పారు. అందుకే 2019లో టీడీపీని ప్రజలు చిత్తుగా ఓడించారన్నారు. మరలా ఇప్పుడు జగనన్న పథకాలు, పక్క రాష్ట్రాల్లోని పథకాలు కాపీకొట్టి అమలు సాధ్యంకాని హామీలు ఇచ్చిన విషయం గమనించాలని ప్రజలను కోరారు. చంద్రబాబు మేనిఫెస్టో పేపర్లకు పరిమితం అని చెప్పారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎంపీగా కేశినేని నానిని, ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ నాయకులు గుంజా శ్రీనివాస్, నాగరాజకుమారి, మొగిలి దయా, మిక్కిలి శరభయ్య, ఐటీసీ ఆనంద్, కుమ్మరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో..

వైఎస్సార్ సీపీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు కుమార్తె భవానీ ఇంటింటి ప్రచారంతో ఓటర్లను ఆకట్టుకున్నారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అందించిన సీఎం వైఎస్ జగన్‌ను బలపర్చాలని కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎంపీ కేశినేని నాని అన్నను, మా నాన్న తిరుపతిరావును గెలిపించాలని కోరారు. ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు నిడిముక్కల శివశంకరరావు, రాయపూడి వెంకటరావు, కోలకాని శ్రీనివాస్, పచ్చిగోళ్ల పండు తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న తిరుపతిరావు కుమార్తె భవానీ

పేదల సంక్షేమమే లక్ష్యం

పుల్లూరు(మైలవరం): పేదల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు అన్నారు. మైలవరం మండలం పుల్లూరు గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తిరుపతిరావు మాట్లాడుతూ పేదవాడు ఆనందంగా ఉండాలంటే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, పుల్లూరు పీఏసీఎస్ అధ్యక్షుడు చిలుకూరు రామకృష్ణారెడ్డి, సర్పంచ్ నాగమల్లేశ్వరి, ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణిస్వామి, పార్టీ మండల అధ్యక్షుడు జి. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. సర్నాలను ప్రధాన రహదారి నుంచి భారీ ర్యాలీతో గ్రామంలోకి ఆహ్వానించారు.

మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణకు ఉద్యమిద్దాం



ఇబ్రహీంపట్నంలో జెండాను ఆవిష్కరిస్తున్న సర్నాల తిరుపతిరావు, యూనియన్ నాయకులు



ఊటుకూరులో వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు



మైలవరంలో మేడే వేడుకలు

మైలవరం: మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణకు ఉద్యమిద్దామని సీఐటీయూ మైలవరం మండల కార్యదర్శి సీహెచ్ సుధాకర్ అన్నారు. మైలవరంలోని సివిల్ సప్లయీస్ గోడౌన్, రైతు బజారు, పంచాయతీ కార్యాలయం సెంటర్ వద్ద బుధవారం మే డే సందర్భంగా సీఐటీయూ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మేడే ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా జగన్ ప్రభుత్వం

ఇబ్రహీంపట్నం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే కార్మికుల సంక్షేమం జరుగుతుందని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు అన్నారు. ఇబ్రహీంపట్నంలో వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ హెచ్–128 ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిగాయి. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. జగనన్న ప్రభుత్వం కార్మికులకు ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. యూనియన్ అధ్యక్షుడు కుటుంబరావు, కార్యదర్శి శ్రీరాములు, వైఎస్సార్ కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు జానీ షరీఫ్, నాగమల్లేశ్వరరావు, ఉష, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే వేడుకలు

ఆగిరిపల్లి: మండలంలో మేడే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆగిరిపల్లిలోని సీపీఎం కార్యాలయంలో, నెక్కలం గొల్లగూడెం కుశలవ కంపెనీ వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. సీపీఎం మండల కార్యదర్శి శివ నాగరాజు, ప్రసాదు, రాజులపాటి చంటి, కార్మిక సంఘం అధ్యక్షుడు నైనవరపు ఉలక్కయ్య, వ్యవసాయ, కార్మిక సంఘం, నాయకులు పాల్గొన్నారు.

● గంపలగూడెం: ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని మండలంలోని పలు గ్రామాల్లో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఊటుకూరులో వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ జెండాను యూనియన్ అధ్యక్షుడు జక్కుల కృష్ణ ఎగురవేసి మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ఉండాలన్నారు. ఉపాధ్యక్షులు షేక్ రహంతుల్లా, కార్యదర్శి మేరుగు రంజిత్‌కుమార్, కార్మికులు పాల్గొన్నారు. తోటమూల టూ వీలర్ మెకానిక్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వై–జంక్షన్ నుంచి గంపలగూడెం గాంధీ సెంటర్ వరకు మెకానిక్‌లు బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా తోటమూల యూనియన్ జెండాను ఆవిష్కరించారు. సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో తోటమూల సీపీఎం కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జెండా ఆవిష్కరించారు.

● ఎ.కొండూరు: మండలంలోని రామచంద్రాపురం, చీమలపాడు, ఎ.కొండూరు, కంభంపాడు, గొల్లమందల గ్రామాల్లో బుధవారం మేడే వేడుకలు సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ మండల కార్యదర్శి జట్టి వెంకటేశ్వరరావు మేడే ప్రాధాన్యతను వివరించారు. అనంతరం కంభంపాడు ముఠా యూనియన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. సీపీఎం, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం: రెడ్డిగూడెంలో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో భవన నిర్మాణ కార్మికుల సంఘం సీఐటీయూ మండల అధ్యక్షులు కొండపల్లి పరమేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. కొవ్వూరు సుబ్బారావు, టి. నాగరాజు, సిద్దు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

నూజివీడులో ఘనంగా మేడే వేడుకలు

నూజివీడు: నూజివీడు మండలం, పట్టణంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మేడే వేడుకలను కార్మికులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తుక్కులూరు కోరమాండల్ పెయింట్స్ ఫ్యాక్టరీ వద్ద కార్మికులు మేడే పతాకాన్ని ఎగురవేశారు. నూజివీడు ముఠా వర్కర్స్ యూనియన్ బిల్డింగ్ వద్ద, పెద్దగాంధీబొమ్మ సెంటర్‌లో, కోఆపరేటివ్ బ్యాంకు వద్ద, బస్టాండు, భవన నిర్మాణ కార్మిక భవన్, ఏరియా ఆసుపత్రిలో, సివిల్ సప్లయిస్ కార్మికులు ఆయా ప్రాంతాల్లో ఏఐటీయూసీ పతాకాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు చలసాని వెంకట రామారావు మాట్లాడుతూ మేడే ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చాట్ల పుల్లారావు, అక్కినేని రాజా పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో...

సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. చిన్న గాంధీ బొమ్మ సెంటర్, బస్టాండు సెంటర్, ట్రిపుల్ ఐటీ వద్ద మేడే పతాకాలను ఎగురవేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎస్ఆర్ హనుమాన్లు, జి.రాజు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కూటమి మేనిఫెస్టోను ప్రజలు నమ్మరు

వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు



చంద్రుపట్లలో ప్రచారం చేస్తున్న స్వామిదాసు

చంద్రుపట్ల(విస్సన్నపేట): టీడీపీ కూటమి హామీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేసిన వైఎస్సార్ సీపీని ప్రజలు ఆదరిస్తారని వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. మండలంలోని తెల్లదేవరపల్లి, చంద్రుపట్ల, లంబాడీ తండా, మారేమండ, నరసాపురం గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు, యువకులు ఘన స్వాగతం పలికి హారతులు పట్టారు. స్వామిదాసు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మించిన విశ్వసనీయత మరెవ్వరికీ లేదన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99శాతం అమలు చేసిన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచారన్నారు. గతంలో 600లకు హామీలు ఇచ్చిన చంద్రబాబు ఎన్నింటిని అమలు చేశారని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం తథ్యం అని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా కేశినేని నానిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

చనుబండలో ఇంటింటికీ వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం

చాట్రాయి: మండలంలోని చనుబండ గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఆ కుటుంబానికి చేకూరిన పథకాల లబ్ధిని వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ప్రతాప్ అప్పారావు, కారుమూరి సునీల్ యాదవ్‌లను గెలిపించాలని కోరారు. జగన్ ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, చంద్రబాబు వస్తే పథకాలు రద్దు చేస్తారని ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ విస్సంపల్లి జ్యోతి, ఎంపీటీసీ దార్ల సోనీ ఆనంద్, వైఎస్సార్ సీపీ నాయకులు మోరంపూడి నాగేశ్వరరావు, వనమా వాసు, వంకిణి వెంకటేశ్వరరావు, దిరిశాల చినబాబు, జల్లేపల్లి పరమేశ్వరరావు పాగడపూల శివకుమార్, విస్సంపల్లి రామకృష్ణ, దార్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మూడు గడ్డివాములు, పశువుల పాక దగ్ధం



దగ్ధమవుతున్న గడ్డివామి

గాదెవారిగూడెం(గంపలగూడెం): మండలంలోని గాదెవారిగూడెంలో బుధవారం అగ్నిప్రమాదం జరిగింది. మూడు గడ్డివాములు, ఒక పశువుల పాక కాలి బూడిదయ్యాయి. సేకరించిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నంద్యాల సైదుబాబు, నంద్యాల సురేంద్రబాబు, నంద్యాల కృష్ణారావు స్థానికంగా పశువుల మేత దొరకని కారణంగా గడ్డిని కొనుగోలు చేసి ఇంటి వెనుక ఖాళీ స్థలంలో వాములు వేశారు. ఒక గడ్డివామి వద్ద చెలరేగిన మంటలు మిగిలిన వాటికి అంటుకున్నాయి. గ్రామస్తులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. తిరువూరు అగ్నిమాపక కేంద్రం సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేశారు. ఈ ప్రమాదంలో నంద్యాల సైదుబాబు, నంద్యాల సురేంద్రబాబు, నంద్యాల కృష్ణారావుకు చెందిన గడ్డివాములు, నంద్యాల రాఘవరావుకు చెందిన పశువుల పాక కాలిబూడిదయ్యాయి. అగ్నిప్రమాదానికి కారణం తెలియలేదు.

రేపటి నుంచి మైలవరం ఆర్‌సీఎం చర్చి స్వర్ణోత్సవాలు

మైలవరం: మైలవరం ఆర్‌సీఎం చర్చి స్వర్ణోత్సవాలు మే 3 నుంచి 5వ తేదీ వరకు జరుగుతాయని విచారణ గురువు అనిల్ ఫ్రాన్సిస్ తెలిపారు. మైలవరం ఆర్‌సీఎం చర్చి కార్యాలయంలో బుధవారం మీడియాతో ఆయన మాట్లాడారు. చర్చి ప్రారంభించి 50 వసంతాలు పూర్తయ్యాయని, 50 వసంతాల విశ్వాస పండుగను మైలవరం పరిసర గ్రామాలలోని విశ్వాసులు ఘనంగా జరుపుకుంటారని చెప్పారు. ఈ సందర్భంగా స్వస్థత ఆరాధనలు సాయంత్రం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు జరుగుతాయన్నారు. మే 5న ప్రత్యేక జూబ్లీ మహోత్సవాలు విజయవాడ మేత్రాణులు తెలగతోటి జోసఫ్ రాజారావు, పలువురు గురువులతో సమిష్టి దివ్య బలి పూజ సమర్పించి ఆశీర్వాదాన్ని అందిస్తారని చెప్పారు. విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మీడియా కో–ఆర్డినేటర్ పి. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

నందిగామ: వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయమని డాక్టర్ కొంకిమళ్ళ లీలాప్రసాద్ అన్నారు. అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో గురుస్వామి కొప్పు రమేష్ పర్యవేక్షణలో కొత్తబస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. నిత్యం చల్లటి తాగునీరు అందించడంతో పాటు మధ్యాహ్నం సమయంలో మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. గురుస్వాములు ఏచూరి శ్రీనివాసరావు, నరసింహారావు, జంగాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అజోల్ల తొట్ల ఏర్పాటుపై అవగాహన

నందిగామ:మండలంలోని పల్లగిరి గ్రామంలో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు బుధవారం అజోల్ల తొట్ల తయారీపై పాడిరైతులకు అవగాహన కల్పించారు. బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు పవన్ కుమార్, పవన్‌సాయి మోహిత్, సాయితేజ, పవన్ నాగేశ్వర్ గ్రామంలోని పాడి రైతులకు అజోల్ల వినియోగించడంతో పశువులకు కలిగే మేలు, అజోల్ల ఇంట్లోనే తయారు చేసుకునే విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పాడి రైతుల ఇళ్లలో విద్యార్థులు స్వయంగా అజోల్ల తొట్లు ఏర్పాటు చేశారు.

వేంకటాచలస్వామికి సహస్ర దీపాలంకరణ

తిరువూరు: స్థానిక వేంకటాచలస్వామి దేవస్థానంలో చైత్రమాస శ్రవణ నక్షత్ర సందర్భంగా బుధవారం రాత్రి సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. వేంకటాచలస్వామికి ఆలయ అర్చకులు దేవయాజనం వేణుగోపాలాచార్యులు అష్టోత్తర శతనామాలతో అర్చన, విశేషాలంకరణ చేశారు. వైష్ణవగోష్టి సభ్యులు, భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



ఘనంగా గురు విశ్వస్ఫూర్తి జన్మదిన వేడుకలు

పెనుగంచిప్రోలు: స్థానిక శింగవరం రోడ్డులోని స్ఫూర్తి యూనివర్స్‌లో ఆధ్మాత్మిక గురువు గురు విశ్వస్ఫూర్తి 84 వ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పీఠ పూజ, హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తంబరేణి గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పేదలకు వస్త్రదానం చేశారు. ఈకార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని స్ఫూర్తి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మద్యం, సారా విక్రేతల అరెస్ట్



తిరువూరు: తిరువూరు ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో బుధవారం నిర్వహించిన దాడుల్లో ఇద్దరు సారా విక్రేతలను, ఇద్దరు అక్రమ మద్యం అమ్మకందారులను అధికారులు అరెస్టు చేశారు. విస్సన్నపేట మండలం కలగరలో మోటపోతుల రామారావు నుంచి ఐదు లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. ఎ.కొండూరు మండలం కుమ్మరికుంట్ల తండాలో లావూరి శివ నుంచి ఐదు లీటర్ల సారా లభ్యమైంది. గంపలగూడెం మండలం కొణిజర్లలో గుడిద రాంబాబు 29 తెలంగాణ మద్యం సీసాలను ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా ఎస్ఈబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. తిరువూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో తెలంగాణ మద్యం విక్రయిస్తున్న ఊయల అనసూయ నుంచి 56 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తిరువూరు కోర్టులో హాజరుపరిచామని ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపారు.

సామాన్యుడు సర్నాలను గెలిపించండి

మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్‌బాబు

ఇబ్రహీంపట్నం: సామాన్యులకు సైతం అధికారం దక్కాలని సీఎం వైఎస్ జగన్ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా సర్నాల తిరుపతిరావుకు టిక్కెట్ ఇచ్చారని, తిరుపతిరావును గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్‌బాబు కోరారు. జెడ్పీటీసీ, అమర్లపూడి కీర్తి సౌజన్యతో కలిసి దాములూరు, కాచవరం, జూపూడి గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. వైఎస్సార్ సీపీ, టీడీపీ ముఖ్య నాయకులను కలుసుకుని పార్టీ అభ్యర్థులు కేశినేని నాని, తిరుపతిరావు విజయానికి కృషి చేయాలని కోరారు. ఎవరు ఎన్ని పొత్తులు, కుట్రలు పన్నినా వైఎస్సార్ సీపీ విజయం ఖాయమన్నారు. త్వరలో టీడీపీ నుంచి భారీగా వలసలు ఉంటాయని చెప్పారు. మండల కన్వీనర్ బొంత సాంబశివరావు, దుర్గగుడి కమిటీ సభ్యులు చింకా శ్రీనివాసరావు, సర్పంచి డి.రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు నాగేశ్వరరావు, రంగస్వామి, మాజీ ఎంపీటీసీ జయరాజు, కె.కొండలరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పండుకు సన్మానం



పశ్చిగోళ్ల పండును సత్కరిస్తున్న నాయికులు

ఇబ్రహీంపట్నం: వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శిగా నియమితులైన పశ్చిగోళ్ల పండును వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మంద నాగమల్లేశ్వరరావు, యూనియన్ రీజినల్ కార్యదర్శి శ్రీరాములు, ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నల్లమోతు సురేష్ శాలువా కప్పి బొకే అందజేసి సత్కరించారు. వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేసి జీవితంలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. బత్తుల రాజేష్, జంపాన ఉష, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే ప్రతాప్ ప్రచారం

ఆగిరిపల్లి: వైఎస్సార్ సీపీ నూజివీడు ఎమ్మెల్యే అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావు గురువారం ఉదయం చొప్పరమెట్లలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు తెలిపారు. నాయకులు, కార్యకర్తలంతా పాల్గొనాలని ఆయన కోరారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



ఇబ్రహీంపట్నం వీటీపీఎస్‌ను సందర్శించిన నరీందర్ సింగ్ బాలి

ఇబ్రహీంపట్నం: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు నరీందర్ సింగ్ బాలి అన్నారు. మైలవరం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం వీటీపీఎస్‌ను బుధవారం నరీందర్ సింగ్ బాలి సందర్శించారు. వీటీపీఎస్ ఉద్యోగులతో సమావేశమై ఈ నెల 13న జరుగనున్న ఎన్నికల్లో ఓటు వేసి నూరు శాతం ఓటింగ్ నమోదయ్యేలా చూడాలన్నారు. ఓటు ప్రాముఖ్యత, ఓటర్ బాధ్యత, మన ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలనే దానిపై అవగాహన కల్పించారు. 13న జరిగే ఓట్ల పండుగను ఆనందంగా ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు.

తిరుపతిరావుకు మద్దతుగా ప్రచారం

రెడ్డిగూడెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయని వైఎస్సార్ సీపీ మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు తనయుడు మణికంఠ అన్నారు. రెడ్డిగూడెంలో తిరుపతిరావు విజయాన్ని కాంక్షిస్తూ వారి కుమారుడు సర్నాల మణికంఠ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోను వివరించారు. మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు, విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్(నాని)లకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పైడిమర్ల శ్రీనివాసరెడ్డి, వీరా వెంకయ్య, భీమిరెడ్డి గోపికృష్ణారెడ్డి, బత్తుల నాగిరెడ్డి, సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.